ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
శుక్రవారం 7 జూన్ 2024

ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించాలి


రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో గణపతి

భీమిని, జూన్ 6: మండలంలోని అన్ని గ్రామాల్లోని ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించాలని జడ్పీ సీఈవో గణపతి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఉపాధిహామీ పథకం పనుల గురించి తెలుసుకున్నారు. రోజు ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారని, ఎంత కూలీ ఇస్తున్నారని సరైన సమయంలో వేతనాలు ఇస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు సరైన సమయంలో వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రూ.300 కూలీ డబ్బులు వచ్చేలా పనులు కల్పించాలన్నారు. ఎంపీవో షేక్ సప్దర్ అలీ, ఏపీవో భాస్కర్‌రావు, ఈసీ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ లలిత, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కలు, కోతుల నివారణ చర్యలు శూన్యం


ప్రత్యేక ఆసుపత్రి భవనం

- కు.ని. ఆపరేషన్లు చేయాలని నిర్ణయం
- 18 నెలల క్రితమే ప్రత్యేక ఆస్పత్రి సిద్ధం
- లక్ష్యం మేరకు జరగని శస్త్ర చికిత్సలు
- వీధి కుక్కల విజృంభణతో భయాందోళనలో ప్రజలు

మంచిర్యాల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కల నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ నత్తనడకన నడుస్తోంది. వీధి కుక్కలకు కుటుం బ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసే కార్యక్రమం లక్ష్యం దిశగా పయనించడం లేదు. ఇటీవల వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది మందమర్రి మండలంలో 15 మందిపై వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. తాజాగా గత నెల 31న జిల్లా కేంద్రంలోని చున్నంబట్టి ప్రాంతంలో తాళ్లపెల్లి ప్రసాద్ అనే వ్యక్తిపై దాడి చేసిన శునకం ఆయన ఎడమ చేతి వేలును కొరికి ఎత్తికెళ్లింది. బృందావనం కాలనీ లో పెయింటింగ్ పనులు చేస్తున్న నలుగురు కూలీలపై దాడి చేసింది. గతంలో వీధి కుక్కల ఆగడాలు ఎక్కువైనపుడల్లా మున్సిపాలిటీల ఆధ్వర్యంలో విషపూరిత మైన ఇంజక్షన్లు ఇచ్చి వాటిని హతమార్చేవారు. పీపుల్ ఫర్ ద ఎథికల్ ట్రీట్ మెంట్ ఆఫ్ ఎనిమల్స్ చట్టంతో కేంద్ర ప్రభుత్వం కుక్క లను వధించడం నేరంగా పరిగణిస్తున్నారు. దీంతో కొన్నాళ్లుగా కుక్కల పై విష ప్రయోగం చేయడాన్ని నిలిపివేశారు.

కు.ని. శస్త్రచికిత్స ద్వారా నిర్మూలన

కుక్కలను చంపడం చట్టవిరుద్ధమైనప్పటి కీ వాటివల్ల మనుషుల ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వాలు చర్యలు చేపడు తున్నాయి. ఇందులో భాగంగా ఆడ, మగ కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స లు చేయడం ద్వారా వాటి జాతి వ్యాప్తికి అడ్డుకట్ట వేసేందు కు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా వీధుల్లో సం చరించే కుక్కలను పట్టుకొని వాటికి శస్త్రచికిత్సలు చేసి సం తానోత్పత్తి కలగకుండా చర్యలు చేపట్టవలసి ఉంది. కాల క్ర మంలో వీధి కుక్కలను నిర్మూలించే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టవలసి ఉండగా, ఆ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

జిల్లాలో 10వేల పైచిలుకు గుర్తింపు

కు.ని. ఆపరేషన్లు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతా నికి 10వేల పై చిలుకు వీధి కుక్కలను అధికారులు గుర్తించి నట్లు తెలుస్తోంది. ముందుగా ఏడు మున్సిపాలిటీల్లో సంచరి స్తున్న కుక్కలకు శస్త్రచికిత్సలు చేసిన అనంతరం గ్రామ పంచాయతీల పరిధిలో ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు. ముందుగా మున్సిపాలిటీల పరిధిలోని కొన్ని వార్డులను ఎంపిక చేసుకుని వాటికి ఆపరేషన్లు చేసిన అనంతరం వారం రోజులపాటు వాటిని పరిశీలించి వాటిని తిరిగి అదే ప్రాంతంలో వదిలిపెడతారు. కోతులకు కూడా పై విధమైన కు.ని. చికిత్స ద్వారా వాటి వ్యాప్తిని నిర్మూలించాల్సి ఉంది.

రూ.35 లక్షలతో ప్రత్యేక ఆసుపత్రి....

కుక్కలకు, కోతులకు శస్త్ర చికిత్సలు జరిపేందుకు జిల్లా కేంద్రంలోని అండాళమ్మ కాలనీ సమీపంలో ఎనిమల్ కేర్ సెంటర్ పేరుతో రూ. 35 లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్‌తో భవన నిర్మాణం ఇప్పటికే పూర్తికాగా, గత 20 నెలలుగా అలంకార ప్రాయంగా మారింది. భవనంలో ప్రత్యేక వైద్యుని నియామకంతోపాటు ఆపరేషన్ థియేటర్, డ్రెస్సింగ్ రూం, స్టాఫ్ రూం, మందుల గది, షెడ్డను ఏర్పాటు చేశారు.


కుక్కకు కుని ఆపరేషన్ చేస్తున్న వైద్యుడు(ఫైల్)

ఎట్టకేలకు ప్రారంభమైన కు.ని. ఆపరేషన్లు

ప్రత్యేక ఆస్పత్రి నిర్మాణం పూర్తయి ఏడాదిన్నర గడిచినప్పటికీ శస్త్రచికిత్స చేయడంలో నిర్లక్ష్యం వహించారు. ఎట్టకేలకు మొదటి బ్యాచ్ కుక్కలకు ఇటీవల కు.ని. ఆపరేషన్లు పూర్తి చేశారు. సుమారు 20 కుక్కలకు విజయవంతంగా ఆపరేష న్లు నిర్వహించి పరిశీలన అనంతరం వాటి ప్రాంతాల్లో విడిచి పెట్టారు. త్వరలో రెండో బ్యాచ్‌కు ఆపరేషన్లు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. అయితే భవన నిర్మాణం పూర్తయిన వెంటనే శస్త్ర చికిత్సలు ప్రారంభిస్తామన్న అధికారులు కార్యా చరణలో ఆలస్యం కారణంగా వీధి కుక్కల సంఖ్య పెరిగింది. అధికారులు చెబుతు న్న ప్రకారం నెలలో గరిష్టంగా 100 కుక్కలకు కూడా శస్త్ర చికిత్సలు జరిగే అవ కాశం లేదు. జిల్లాలో 10వేలకు పైగా వీధి కుక్కలు ఉండగా, వాటికి కు.ని. ఆప రేషన్లు చేయాలంటే చాలా కాలం పడు తోంది. ఈ లోగా వాటి వ్యాప్తి మరిం తగా పెరిగే అవకాశాలున్నాయి.

గాయపడిన ఉపాధి కూలీలకు పరిహారం అందించాలి


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధిహామీ కూలీలు

దండేపల్లి, జూన్ 6: ఉపాధి పనికి వెళ్లి వస్తుండగా ఆటో ట్రాలీ బోల్తా పడిన ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఉపాధిహామీ కూలీలకు పరిహారం అందించాలని గురువారం ఎంపీడీవో ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో దుర్గదాస్‌కు ఉపాధిహామీ కూలీలు వినతిపత్రం అందించారు. మే 17న దండేపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు కడెం ప్రధాన కాలువలో పూడికతీత పనులకు వెళ్లారు. పనులు ముగించుకొని ఆటో ట్రాలీలో వెళ్తుండగా కాలువలో బోల్తా పడింది. ప్రమాదంలో 18 మందికి గాయపడ్డారు. ప్రభుత్వ పరంగా తమకు పరిహారం అందించాలన్నారు.

క్రికెట్ విజేత మంచిర్యాల



బెల్లంపల్లి, జూన్ 6: బెల్లంపల్లిలోని నెంబరు 2 క్రీడా మైదానంలో మే 28 నుంచి మురళి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. టోర్నమెంట్‌లో కరీంనగర్, కొమురంభీంఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో మంచిర్యాల, కరీంనగర్ జట్లు తల పడగా మంచిర్యాల జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు ఎంఎంసీసీ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ జాడి శేఖర్‌లు బహుమతులు అందించారు. సీనియర్ కోచ్ అల్లం గౌతమ్, ఎంపైర్లు దుర్గయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు


చింతపల్లిలో ఇనుప రాడ్లు తేలిన విద్యుత్ స్తంభం

దండేపల్లి,జూన్ 6: చింతపల్లి, రాజంపేట వెళ్లే రహదారి, పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయి. ఈదురుగాలులు వీచినపుడు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. స్తంభానికి ఉన్న సిమెంట్ ఊడిపోయి ఇనుప ఊచలు తేలి ఎప్పుడు విరిగి పడుతుందో తెలియని పరిస్థితి ఉంది. దీంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. చెల్కగూడలో ఏఎల్ఆర్ గార్డెన్ వెనుక ఉన్న పొలంలో విద్యుత్ స్తంభాల మధ్య తీగలు వేలాడుతున్నాయి. ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది స్పందించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, తీగలు సరిచేయాలని రైతులు కోరుతున్నారు.


చెల్కగూడలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 6: గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను ఈనెల 9న పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. గురువారం హైద్రాబాద్ నుంచి టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, టీజీపీఏ రవిగుప్తాతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పరీక్షకు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడంపై శిక్షణ ఇవ్వడంతోపాటు పోలీసు బయోమెట్రిక్ అధికారుల ద్వారా ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని, పరీక్ష అనంతరం హైద్రాబాద్ పంపించే సమయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనా లు జిల్లాల వారీగా సమకూర్చామని, రైతులకు ఇబ్బందులు లేకుండా అందించాలన్నారు. మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేయాలన్నారు. పాఠశాలల ప్రారంభం రోజు విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు అందించాలన్నారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షకు జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9,384 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించామన్నారు. అదనపు కలెక్టర్ రాహుల్, అధికారులు వెంకటేష్, సురేఖ, యాదయ్య, వెంకటేశ్వర్‌రావు, చక్రపాణి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

జిల్లాలో మోస్తరు వర్షం


కాసిపేటలో లేచిపోయిన ఇంటిపైకప్పు రేకులు

కాసిపేట, జూన్ 6: మండలంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. కాసిపేట పంచాయతీలోని అశోక్‌నగర్‌లో ఇంటిపైకప్పు రేకులు లేచిపోయి గోడ కూలింది. ఇంట్లోని వారు బయటకు పరిగెత్తడంతో ప్రాణాపాయం తప్పింది. వర్షానికి నిత్యవసర సరుకులు తడిచిపోయాయి. కాసిపేట బైపాస్‌లోని రహదారిపై చెట్టు కూలింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడగా విషయం తెలుసుకున్న పంచాయతీ అధికారులు సిబ్బందితో చెట్లను తొలగించారు.

మందమర్రిటౌన్: పట్టణంలో భారీ వర్షం కురిసింది. కోల్‌బెల్ట్ రోడ్డుతో పాటు ఎంవీటీసీ రోడ్డుపై వరద నీరు ప్రవహించింది. రామన్ కాలనీ, రాజన్నలవాడ రోడ్లపై నీరు నిలిచింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పాల చెట్టు ఏరియా నుంచి కేకే 5 బంగ్లాస్ వరకు రోడ్డుపై వరద నీరు ప్రవహించింది. కొన్ని రోజులుగా ఎండ, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు వర్షం ఊరటనిచ్చింది. వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందారు. కూరగాయల మార్కెట్‌లో నీరు చేరి బురదమయంగా మారింది.

మందమర్రిరూరల్: మామిడిగట్టులో గాలివాన బీభత్సం సృష్టించింది. దుర్గం రవి, దుర్గం శ్రీనివాస్, కాల్వ రామయ్య, ప్రకాష్, సంపత్‌లకు చెందిన ఇండ్ల ఇండ్లపైకప్పు రేకులు లేచిపోయాయి. విద్యుత్ వైర్లు తెగిపోయి అంతరాయం ఏర్పడింది. నష్టపోయిన వారిని ఆదుకోవాలని బాధితులు కోరారు.

14న జడ్పీ సర్వసభ్య సమావేశం

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 6: జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 14న ఉదయ 10.30 గంటలకు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బాధిత కుటుంబానికి చేయూత

జన్నారం, జూన్ 6 : ఇటీవల ఈదురుగాలులతో కలమడుగు గ్రామానికి చెందిన నిరుపేద వడ్రంగి రాజన్న ఇంటి పైకప్పులు లేచిపోగా గురువారం రాజన్న కుటుంబాన్ని ఎస్‌సీటీ చైర్మన్, టీఎస్‌ఎంవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత పరామర్శించారు. 25 కేజీల బియ్యం, సరుకులు, ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎంపీటీసీ సర్వేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నరసగౌడ్, సంతోష్, వెంకటేష్, రుబెన్, అరుణ్ పాల్గొన్నారు.

నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని


సమన్విత

హాజీపూర్, జూన్ 6: గుడిపేట గ్రామానికి చెందిన లగిశెట్టి సమన్విత నీట్ ఫలితాల్లో 529 మార్కులు సాధించింది. ఎంబీబీఎస్‌లో సీటు వచ్చే అవకాశం ఉందని తల్లిదండ్రులు సుజాత రాజగోపాల్ తెలిపారు. సమన్విత 10వ తరగతి వరకు మంచిర్యాల శ్రీచైతన్య పాఠశాలలు, ఇంటర్ హైద్రాబాద్‌లోని శ్రీచైతన్య కళాశాలలో చదివింది. స్థానికులు, బంధువులు అభినందించారు.

దాడి చేసిన వ్యక్తుల రిమాండ్

జన్నారం, జూన్ 6 : తపాలపూర్ చెక్‌పోస్టు వద్ద ఈ నెల 2న బీట్ అధికారి సాయికుమార్, వాచర్ శ్రీనివాస్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాజవర్ధన్ గురువారం తెలిపారు. అటవీ అధికారులపై మేదరిపేటకు చెందిన ఆడెపు శ్రావణ్‌కుమార్, నర్సాపూర్ చెందిన తీగల ఉదయ్‌కుమార్, నెల్కివెంకటాపూర్ చెందిన దురిశెట్టి శ్రీనివాస్‌లు దాడి చేయగా వీరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

రేపు చేప మందు పంపిణీ

దండేపల్లి, జూన్ 6: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 8 శనివారం గ్రామానికి చెందిన రంగసాయి ప్రేమ్‌రాజ్ (తుమ్మన్న)-భూలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఉచితంగా చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఉచితంగా చేప మందు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అస్తమా, ఉబ్బస వ్యాధిగ్రస్తులు చేప మందు పంపిణీ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత చేపల మందు కోసం ఒక రోజు ముందు వచ్చే వారికి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖలు రఘపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి తెలిపారు. సమాచారం కోసం శ్రీనివాస్ 9959769143, చిన్నాగౌడ్ 9440707416, తిరుపతి 9908401985, రవీందర్ 9866885308 నంబరులో సంప్రదించాలన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న జడ్జి అర్పితా మారంరెడ్డి

లక్సెట్టిపేటరూరల్, జూన్ 6: పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారంరెడ్డి అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం లక్సెట్టిపేట మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి జడ్జి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటితేనే పర్యావరణం మెరుగు పడుతుందన్నారు. ప్రతీ ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, ఏజీపీ పద్మ, న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, సురేందర్, నళినికాంత్, సుమన్, సత్యం, ప్రకాశం, గణేష్, ఫారెస్టు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చల్లబడిన వాతావరణం

జిల్లాలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 6: మంచిర్యాల జిల్లాలో గురువారం సాయంత్రం వాతావరణం చల్లబడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా ఉన్నా సాయంత్రం పలుచోట్ల వర్షం పడడంతో చల్లబడింది. జిల్లాలోని కాసిపేటలో 42.8, బెల్లంపల్లిలో 41.9, వేమనపల్లి, మంచిర్యాలలో 41.4, కోటపల్లి, జన్నారంలో 40.8, భీమారం, దండేపల్లిలో 40.5, నెన్నెలలో 40.3, హాజీపూర్‌లో 40.2, కన్నెపల్లిలో 39.9, తాండూర్‌లో 39.8, జైపూర్‌లో 39.7, నస్పూర్, భీమినిలో 39.6, లక్సెట్టిపేటలో 39.3, , మందమర్రిలో 39.2, చెన్నూరులో 39.0 డిగ్రీలు నమోదయ్యాయి.

సీఎంను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన వివేక్, వినోద్, వంశీకృష్ణ

చెన్నూరు/మందమర్రి టౌన్, జూన్ 6: సీఎం రేవంత్‌రెడ్డిని హైద్రాబాద్‌లో గురువారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, వినోద్ వెంకటస్వామిలు గురువారం కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాలతో సీఎంను సన్మానించారు. చిన్న వయస్సులోనే పార్లమెంట్‌లో అడుగుపెడుతున్న వంశీకృష్ణను సీఎం అభినందించారు. గురువారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెళ్లి రోజు కావడంతో సీఎం ఎమ్మెల్యేకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితో ఎమ్మెల్యే సతీమణి సరోజవివేక్ ఉన్నారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బెల్లంపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిహైద్రాబాద్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. బెల్లం పల్లి నియోజక వర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీని గెలిపించాలన్నారు.

మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

వేమనపల్లి, జూన్ 6: హరితహారంలో మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. పర్యావరణ దినోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల్లో క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని, హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, ఏపీవో సత్య ప్రసాద్, ఈసీ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీడీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. అందుగులపేటలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. అనంతరం బడిబాట విజయవంతం చేయాలని, బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులకు యూనిఫాంలను అందజేశారు. కార్యదర్శి నరేష్, విద్యాలత పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

ఏసీసీ, జూన్ 6 : మంచిర్యాల మండలంలోని ప్రభుత్వ, లోకల్ బాడీ, మోడల్ స్కూల్, కేజీబీవీలకు ఎంఈవో జాడి పోచయ్య గురువారం పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 30 ఉన్నాయని, వీటిలో ప్రాథమిక పాఠశాలలు 21, ప్రాథమికోన్నత పాఠశాల 1, ఉన్నత పాఠశాలలు 6, మోడల్‌స్కూల్1, కేజీబీవీ1 ఉన్నాయన్నారు. పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలని సూచించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో

భీమారం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం ఎంఈవో రాధా కృష్ణమూర్తి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంరోజు విద్యార్థులకు పుస్తకాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సీఆర్‌పీ సాగర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సునీల్, సీసీఓ ఇంతియాజ్ పాల్గొన్నారు.

కాకాకు నివాళి

మందమర్రిటౌన్, జూన్ 6: హైద్రాబాద్‌లో దివంగత కాకావిగ్రహానికి కాకా తనయుడు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, మనవడు పెద్దపల్లి ఎంపీ గడ్డంవంశీకృష్ణ నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కాకా ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

షీటీంపై మహిళలకు అవగాహన

జైనూర్, జూన్ 6: మండల కేంద్రంలో గురువారం షీటీం బృందం మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈసందర్భంగాషీటీం ఇన్‌చార్జి సునీత మాట్లాడుతూ జిల్లాలోని మారుమూలప్రాంతాల్లో మహిళలు వేదింపులకుగురైతే షీటీంను ఆశ్రయించాలన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలోషీటీంసభ్యులు శ్రీలత,స్వప్న పాల్గొన్నారు.

సీఎంను కలిసి అజ్మీర శ్యాంనాయక్

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 6: హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజక వర్గంలో గిరిజన ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేక పడరాని పాట్లు పడు తున్నారని ప్రత్యేక అభివృద్ధికోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సీఎంసానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.

12న మండల సర్వసభ్య సమావేశం

సిర్పూర్(టి), జూన్ 6: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో ఈనెల 12న మండలసర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ ఒకప్రకటనలో తెలిపారు.ఎంపీపీ, ఎంపీటీ సీలు, అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

ఉమ్మడిజిల్లా స్థాయి చదరంగ పోటీలు

రెబ్బెన, జూన్ 6: రెబ్బెన మండలం గోలేటిటౌన్ షిప్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఈనెల 9నుంచి ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు ఎం శ్రీనివాసరావు తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో అండర్-9, అండర్-13, అండర్-15 విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పూర్తి వివరాలు ఆర్బిటర్ అంబాల కల్పన సెల్‌నెంబరు 8978146456ను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో ఎంపీసీ గ్రూపు మంజూరు

దహెగాం, జూన్ 6: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూపు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ అమరేందర్ తెలిపారు. ఇప్పటి వరకు కళాశాలలో బైపీసీ, సీఈసీ గ్రూపు ఉండగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఎంపీసీలో కూడా అడ్మిషన్ పొందవ చ్చున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

లక్షెట్టిపేటరూరల్, జూన్ 6: లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని గంపలపల్లికి చెందిన చందా మీనమ్మ (76) అనే వృద్ధురాలు గురువారం ఆంధ్రబోర్ సమీపంలో ఆటో ఢీకొని మృతిచెందింది. మృతురాలు దుస్తులు అమ్ముకుని జీవిస్తోంది. ఉత్కూరు చౌరస్తా నుంచి నుంచి కరీంనగర్ చౌరస్తా వైపు వెళ్తున్న ఆటో వెనక వైపు నుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందింది. మృతురాలి కొడుకు శంకరయ్యఫిర్యాదు మేరకు ఎస్ఐ2 రామయ్య కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

మద్యం మత్తులో నగ్నంగా వ్యక్తి హల్‌చల్

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 6: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లడ్డా డిజిటల్ షోరూం వద్ద ఓవ్యక్తి నగ్నంగా తిరుగుతూ గురువారం హల్‌చల్ చేశాడు. షోరూంలో రెండు రోజుల క్రితం టీవీని బుక్ చేసుకున్నాడు. షాప్‌లో స్టాక్ లేకపోవడంతో గురువారం రమ్మని నిర్వాహకులు తెలిపారు. అయినా టీవీ రాకపోవడంతో మద్యం సేవించి షాపులోకి వెళ్లి నగ్నంగా తిరుగుతూ నిరసన తెలిపాడు. కుటుంబ సభ్యులు, షాపు నిర్వాహకులు నచ్చజెప్పినా వినకుండా నగ్నంగా తిరుగుతూ షాపు మెట్లపై పడుకున్నాడు. కుటుంబసభ్యులు ఇంటికి తీసుకువెళ్లారు.





బడిబాటను విజయవంతం చేయాలి




జన్నారంలో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న డీఈవో, నెల్కివెంకటాపూర్‌లో బడిబాట ర్యాలీ

జన్నారం, జూన్ 6 :బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. గురువారం పొనకల్ పంచాయతీ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం విద్యారంగంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. మున్ముందు కూడా మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. బడిబాటలో భాగంగా ప్రతీ గ్రామంలో బడీడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పాఠ్య పుస్తకాలను డీఈవో పంపిణీ చేశారు. ఎంఈవో విజయ్‌కుమార్, ఎంపీడీవో శశికళ, ఏపీవోరమేష్, ఎస్‌సీకోఆర్డినేటర్ చౌదరి, ప్రధానోపాధ్యాయుడు రామన్న,శ్రీనివాస్ పాల్గొన్నారు.

దండేపల్లి: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎంలు కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలోని హెచ్‌ఎంలు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతోఉపయోగపడుతుందని సూచించారు. ఉచితంగాపాఠ్యపుస్తకాలు, దుస్తులతోపాటు మధ్యాహ్నభోజనవసతులను కల్పిస్తామన్నారు.

వేమనపల్లి: బడిబాటలోభాగంగా వేమనపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బడీడు పిల్లలందరు బడిలో ఉండే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి బడీడు పిల్లలను గుర్తించాలన్నారు. ఎంపీవో శ్రీపతి బాపురావు, ఎంఎన్‌వో శ్రీధర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, హెడ్‌మాస్టర్‌సంధ్యారాణి, కార్యదర్శి శ్యాంచంద్, వీవో లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్‌లు రాణి, మధునయ్య, పాల్గొన్నారు.

ఏసీసీ: పట్టణంలోని గర్మిళ్లప్రభుత్వ ఉన్నత పాఠశాల, హమాలీవాడ ప్రాథమిక పాఠశాల, స్టేషన్ రోడ్డు ప్రాథమిక పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, మెప్మా సిబ్బంది, ఆదర్శపాఠశాల కమిటీసభ్యుల ఆధ్వర్యంలో బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ర్యాలీనిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, పాఠశాలల హెచ్‌ఎంలు, మెప్మా సిబ్బంది, టీఎంసీ చంద్రయ్య, సీవోలు సుజాత, అరుణ, సరోజ పాల్గొన్నారు.

భీమారం: మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధు లు, అధికారులు నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వపాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను ప్రజలకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు కైలాస్, స్వర్ణలత, మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూర్: మండలంలోని అన్నిపాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు,పాఠశాల చైర్మన్,వీవో గ్రూపుసభ్యులతోగ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి బడిబాట ప్రతిజ్ఞచేశారు. తంగళ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఎంఈవో ప్రభాకర్‌పాల్గొని మాట్లాడారు.ఉపా ధ్యాయులు, పంచాయతీ, అంగన్‌వాడీ సిబ్బంది బడిబాటలో పాల్గొని బడీడు పిల్లలందర్నిబడిలో చేర్పించాలన్నారు. కిష్టంపేటలో నిర్వహించిన బడిబాటలో ఇంటింటికి ప్రధానోపాధ్యాయుడు మాసాడి శ్రీరాములు వెళ్లి పిల్లల వివరాలను సేకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తేసొంత ఖర్చులతో విద్యార్థులకు నోటుపుస్తకాలు, బ్యాగులు అందజేస్తానని తెలిపారు.ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, మాణిక్‌రావు, అంగన్‌వాడీలు, సిబ్బంది పాల్గొన్నారు.




మంచిర్యాలలో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, అధికారులు, తంగళ్లపల్లిలో బడిబాట ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈవో

నగేష్‌తో కాదు మోదీతో పోటీలో ఓడిపోయాను

● కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 6: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్‌తో కాదు మోదీతో పోటీలో తాను ఓడిపోయానని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. ఓటమి తరువాత మొదటిసారి జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమె కాంగ్రెస్‌కమిటీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు అధ్యక్షతన జిల్లాకేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోడం నగేష్‌కు ఓటుబ్యాంకు లేదని తాను మోదీ మానియాతో పడ్డ ఓటుబ్యాంకుతోనే ఓడిపోయానని అన్నారు. తనకు రాజకీయం తెలియనప్పటికీ ఆదిలాబాద్‌పార్లమెంట్‌నియోజకవర్గంలో 4,77,000 పైచిలుకు ఓట్లురావడంలో కార్యకర్తల పాత్ర ఎంతో ఉందన్నారు. తాను గెలవాలని కృషి చేసిన ప్రతికార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నానంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పెద్దఎత్తున తనకు మెజార్టీ రావడానికి జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్య క్షుడు కూడా కార్యకర్తలా పనిచేశారని అన్నారు. నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మరిచిపోనని అన్నారు. పార్లమెంట్ పరిధిలో తాను ఓటమి పాలైన ప్పటికీ కార్యకర్తల శ్రమతో ఆసిఫాబాద్‌లో గెలిచానని అన్నారు. నియోజక వర్గంలోని కార్యకర్తలు తనను ఎంతో ఆదరించారని భవిష్యత్‌లో కూడా తాను పిల్లలను తల్లి ఎలా చూసుకుంటుందో కార్యకర్తలందరినీ అలాగే చూసుకుంటానని తెలిపారు. అంతకుముందు డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆర్థికంగా బలంగాఉన్నా వారికి ఎన్నడు కూడా టికెట్లు ఇవ్వలేదని దీనికి నిదర్శనమే ఎమ్మెల్యే ఎన్నికల్లో బొజ్జు పోటీ చేయడం అన్నారు. అదే పంథాలో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఒక సాధారణ జీవితం గడిపిన ఉపాధ్యాయురాలికి టికెట్ ఇచ్చారన్నారు. గెలుపుకోసం ఆహర్నిశలు కృషి చేసినప్పటికీ లక్ష్యం సాధించలేక పోయామన్నారు. తమకు ఒడిదుడుకులు సహజమేనని వాటన్నింటినీ ఎదుర్కొంటూ ప్రజలకు సేవ చేస్తామన్నారు.



కంటతడి పెట్టుకుంటున్న ఆత్రం సుగుణ

డీసీసీ అధ్యక్షుడు, కార్యకర్తలకు సన్మానం..

పార్లమెంట్ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలో 27వేలకు పైగా మెజార్టీ కాంగ్రెస్‌పార్టీ సాధించిన నేపథ్యంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావును ఆయన నివాసంలో ఎంపీఅభ్యర్థి ఆత్రం సుగుణతో పాటు కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తంతా కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థికి మెజార్టీ వచ్చేలా కృషిచేశారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికలవరకు పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆసీఫ్, చరణ్, శ్యాం, అహ్మద్‌బీన్ అబ్దుల్లా, అమానుల్లా పర్వేజ్, మల్లేష్, తన్వీర్, అసద్, రఫీక్, షఫి,శ్రీను, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఎస్‌యూ ఎల్‌ఎల్‌బీ పరీక్షల షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్, జూన్6: శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్‌ఎల్‌బీ నాలుగో, ఆరో సెమిస్టర్, ఎల్‌ఎల్‌ఎం 4వ సెమిస్టర్‌లకు సంబంధించిన తేదీలను యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శ్రీరంగప్రసాద్ విడుదల చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని ఆయన పేర్కొన్నారు.

గుప్త నిధుల పేరిట మోసం చేస్తున్న ముఠా అరెస్ట్


సిర్పూర్(టి), జూన్ 6: మండలంలో గుప్త నిధుల పేరిట మోసం చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. కౌటాల మండలం విజయ నగరం గ్రామానికి చెందిన మీసాల బాబురావు, అదే మండలానికి చెందిన జోజప్పను కలిసి సిర్పూర్(టి) మండలకేంద్రంలోని డౌనల్ ఏరియాలోని మీ మామ ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని బాబురావు చెప్పాడు. వాటిని తాను వెలికితీస్తానని అందుకు రూ.80 వేలు ఖర్చు అవుతాయని జోజప్పకు చెప్పగా అతనికి రూ.80 వేలు అందజేశాడు. దీంతో గత డిసెంబర్ 23న బాబు రావు జోజప్ప మామ ఇంటికి వెళ్లి క్షుద్రపూజలు చేశాడు. ఒక మట్టితో కూడిన సంచిని తీసి ఇది ఎవరైనా చూస్తే చనిపోతారని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మరో రెండునెలల తరువాత సిర్పూర్(టి) మండలం చింతకుంట గ్రామంలో ఓమహిళ ఇంటికి మీసాల బాబురావుతోపాటు చింతలమానేపల్లి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీధర్, లావుడ్యప్రసాద్ వైద్యం చేయడానికి వెళ్లారు. మీఇంట్లో గుప్తనిధి ఉందని వారికి కూడా మాయమాటలు చెప్పి నమ్మించాడు. ఈవిషయం తెలుసుకున్న జోజప్ప అక్కడికి చేరుకుని నువ్వు అందరినీ మోసం చేస్తున్నావని తనవద్ద తీసుకున్న రూ.80 వేలు తిరిగివ్వాలని బాబురావును అడిగాడు. దీంతోచింతకుంట గ్రామానికిచెందిన మహిళ ఇంట్లో చేపట్టిన గుప్తనిధుల తవ్వకాల్లో అరకేజి బంగారు బిస్కెట్ లభించిందని నేను రూ.80వేలు ఇచ్చేవరకు అదినీవద్దే ఉంచుకోవాలని అందజేశాడు. అనంతరం అక్కడినుంచి వెళ్లి పోయాడు. అనుమానం వచ్చిన జోజప్ప బంగారు బిస్కెట్‌ను పరీక్ష చేయించగా అది నకిలీదిగా తేలింది. దీంతో జోజప్ప అవాక్కై గతనెల సిర్పూర్(టి) పోలీసుస్టేషన్‌లో బాబురావు గుప్తనిధుల తవ్వకాల ముఠాపై ఫిర్యాదు చేశాడు. దీంతో కేసునమోదుచేసిన ఎస్సై దీకొండరమేష్ నెలరోజుల పాటు నిఘాపెట్టి మీసాల బాబురావు, అజ్మీర శ్రీధర్, లావుడ్య ప్రసాద్‌ను పట్టుకుని గురువారం రిమాండ్ చేశారు.

శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం

ఆసిఫాబాద్, జూన్ 6: ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లాకేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఆరెసంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆరెసంక్షేమసంఘం జిల్లాఉపాధ్యక్షుడుబిక్కాజీ మాట్లాడుతూ శివాజీచరిత్రను ప్రతిఒక్కరుస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మారుతి, సంతోష్, ప్రణయ్, జక్కయ్య, బాలేష్, నాగరాజు, ప్రణయ్, దేవరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.



శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆరె సంఘం నాయకులు













ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ

ఆసిఫాబాద్, జూన్ 6: జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి తుకారాంభట్ ఆదేశాల మేరకు ప్రోగ్రాంఆఫీసర్, పీసీపీఎన్‌డీటీ డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్‌సెంటర్లను తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించారు. అర్హులైన వైద్యులు మాత్రమే స్కానింగ్ నిర్వహించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా లింగనిర్ధారణ చేసినట్లయితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, మణికాంత్, సాయికుమార్ పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

ఆసిఫాబాద్, జూన్ 6: ఈనెల 9ననిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నిజిల్లాల కలెక్టర్‌లు, అడిషనల్‌కలెక్టర్‌లు, ఎస్పీలతోనిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో సూచించారు. ఇప్పటికే అన్ని పరీక్షాకేంద్రాల సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు. పరీక్షాపత్రాలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తూ పూర్తి బందోబస్తు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 6పరీక్షా కేంద్రాలు, 1271మంది అభ్యర్థులు, కాగజ్‌నగర్ పట్టణంలో 7పరీక్షా కేంద్రాలు 1512 మంది హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన్యాయమూర్తి ఎంపీ రమేష్

ఆసిఫాబాద్, జూన్ 6: ఆసిఫాబాద్‌కోర్టు ఆవరణలో ఈనెల 8న నిర్వహించే రెండో జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధానన్యాయమూర్తి ఎంపీ రమేష్ అన్నారు. గురువారం ఆయన చాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌అదాలత్‌లో కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్‌అదాలత్‌లో సివిల్, క్రిమినల్, సైబర్ క్రైం, మోటారువెహికల్ యాక్టు, ఈ-చాలన్ తదితరకేసులను పరిష్కరించవచ్చన్నారు. గత లోక్‌అదాలత్‌లో జిల్లాలో2346కేసులను పరిష్కరించామన్నారు. ఈలోక్‌అదాలత్‌లో జిల్లాలోని ఆసిఫాబాద్ కోర్టుపరిధిలో మూడుబెంచ్‌లు, సిర్పూర్(టి)కోర్టు పరిధిలో ఒక్కబెంచ్‌లో రాజీమార్గంద్వారా కేసులను పరిష్కరిస్తామన్నారు. వయస్సుమీద పడిన వారు, వాతావరణ పరిస్థితుల కారణంగా రాలేని కక్షిదారులు ఆన్‌లైన్‌ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్విని యోగం చేసుకోవాలని రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలి


ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న శ్రీనివాసరావు

బెజ్జూరు, జూన్ 6: నకిలీ విత్తనాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లావ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని సోమిని, బెజ్జూరు, సలుగుపల్లి, రెబ్బెన తదితర గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీచేశారు. ఆయాదుకాణాల్లోని స్టాక్‌రిజిస్టర్లను పరిశీలించారు. రైతులకు నకిలీ పత్తి విత్తనాలు అంటగట్టి నట్లయితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు సంబంధిత విత్తనాల రశీదులు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అవసరంమేరకు పత్తివిత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయనవెంట ఏఈవో శ్రీధర్ తదితరులు ఉన్నారు.

మండలాల్లో వ్యవసాయాధికారుల తనిఖీలు


చింతలమానేపల్లి/కౌటాల/జైనూరు: చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్, కౌటాల మండలంలోని గుండాయిపేట గ్రామాల్లో, జైనూరు మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఏఈవోలు తనిఖీ చేశారు. షాపుయజమానులు ప్రభుత్వనిబంధనలు పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీ ధరలకు మాత్రమే విత్తనాలు, ఎరువులు విక్రయించాలన్నారు. అలాగే స్టాక్‌రిజిస్టర్‌లను పరిశీలించి తగుసూచనలు చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులు కూడా అమోదం పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రశీదులు తీసుకోవాలన్నారు.

గాలివాన బీభత్సం


సోమిని- కుశ్నపల్లి రోడ్డుపై విరిగి పడ్డ చెట్టు

బెజ్జూరు, జూన్ 6: మండలంలోని సోమిని, ఇప్పలగూడ, గొర్రెగూడ, దొడ్డిగూడ, తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం గాలివానబీభత్సం సృష్టించింది. గాలితోపాటు వర్షం కురవడంతో పలుగ్రామాల్లో ఇంటి పైకప్పులు ఎగిరిపడ్డాయి. సోమిని-కుశ్నపల్లి గ్రామాల మధ్యగాలికి చెట్టు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉదయం అంతాఎండవేడిమి కారణంగా ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులుపడగా సాయంత్రం ఒక్కసారి వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమై వర్షం కురవడంతో ప్రజలు ఎండ వేడిమినుంచి ఉపశమనం పొందారు.

కొత్త రేషన్ కార్డులపై ఆశలు



● ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

● విడుదల కాని మార్గదర్శకాలు

● జిల్లాలో సుమారుగా 5వేలకు పైనే దరఖాస్తుల పెండింగ్

● మరిన్ని దరఖాస్తులు పెరిగే అవకాశం

చింతలమానేపల్లి, జూన్ 6: ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు మండుతున్నాయి. మార్కెట్లో సన్న బియ్యం ధర కిలో రూ.70 నుంచి 75 పలుకుతోంది. అన్ని పప్పుల ధరలు రూ.200వరకు చేరాయి. వంట నూనె, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే ముఖ్యమంత్రి, మంత్రులు వివిధ సందర్భాల్లో రేషన్‌కార్డులు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఎన్ని కలు ముగిసిన నేపథ్యంలో రేషన్ కార్డుల కోసం అర్హులు ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో ఇలా..

జిల్లాలోని 15మండలాల పరిధిలో మొత్తం 314రేషన్ దుకాణాలు ఉండగా, 1,40,029 ఆహార భద్రత కార్డులు ఉంటే 4,63,010మంది లబ్ధి దారులున్నారు. ఇప్పటికే జిల్లాలోని మీసేవా కేంద్రాల్లో సుమారుగా 5వేలకు పైగా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా అవి పెండింగ్‌లోనే ఉన్నాయి. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ విధివిధానాలు రూపొందిస్తే దరఖాస్తులు మరిన్ని పెరిగే అవకాశం ఉన్నది. ఆరు గ్యారంటీల పథకాలకు అధికారుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా అర్హులైన ప్రతీఒక్కరు దరఖాస్తులు చేసుకున్నారు.

ఇకపై నిరంతర ప్రక్రియ..

పదేళ్లగా కొత్త ఆహారభద్రత(రేషన్) కార్డుల మంజూరు ఊసే లేకుండా పోయింది. ఏటా కుటుంబాల సంఖ్య పెరుగుతున్నా.. ఆ మేరకు కార్డుల సంఖ్య పెరుగుతున్నా.. కార్డుల మంజూరు మాత్రం లేదు. పదేళ్లగా మీసేవా ద్వారా దరఖాస్తులు కూడా తీసుకోకపోవడంతో పథకాల ప్రయోజనాలకు ప్రతిబంధకంగా మారింది. గత ప్రభుత్వం హుజూరాబాద్, మునుగోడు ఇతర శాసనసభ ఉప ఎన్నికల సమయంలో అప్పటికే దరఖాస్తులు చేసి కొన్నేళ్లు వేచి చూసిన లబ్ధిదారులకే ఆహార భద్రత కార్డులను అందించింది. ఆ తర్వాత వెబ్‌సైట్‌లో కార్డుల జారీ, మార్పులు, చేర్పుల ప్రక్రియను నిలిపివేసింది. తాజాగా సీఎం ప్రకట నతో మళ్లీ కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం లభించనుంది. గతంలో కాకుండా నిరంతర ప్రక్రియగా రేషన్‌కార్డులు జారీ చేస్తామని చెప్ప డంతో లబ్ధిదారులకు ఊరట లభించింది. త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధానాలు, మార్గదర్శకాలు విడుదల చేయనున్నారని అధికారులు చెబుతున్నారు.

కొత్తగా పేర్ల నమోదుకు..

అప్పట్లో కార్డులను రద్దు చేయడానికి, కొన్ని కార్డులలో నుంచి కుటుంబ సభ్యుల పేర్లు తొలగించడానికి అనేక కారణాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం, కుటుంబం నుంచి వేరు పడడం, ఒక కార్డు నుంచి మరో కార్డులో చేరిక, వలసలు వెళ్లడం, చనిపోవడం, రెండుకార్డుల్లో పేర్లు ఉండడం, ఇతర కారణాలతో రేషన్‌కార్డులో పేర్లు తొలగించారు. ప్రస్తుతం అర్హుల పేర్లు చేర్చడంతో పాటు కొత్తకార్డు పొందడానికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో పాత రేషన్‌కార్డులో తప్పొప్పుల సవరణకు దాదాపుగా నాలుగేళ్లుగా సేవలు నిలిచిపోయాయి. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారికి, ఇప్పటికే ఏళ్లు గడుస్తున్న వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కార్డుల్లో పేర్ల నమోదు, తొలగింపు నిరంతర ప్రక్రియగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

సర్కార్ సాయం అందక అవస్థలు..

జిల్లాలోని పలు కుటుంబాలు అన్ని అర్హతలున్నా.. రేషన్ కార్డులు లేకపోవడంతో సర్కార్ సాయం అందక నానాఅవస్థలు పడుతున్నారు. రేషన్ దుకాణాల్లో నిత్యావసరాలు పొందలేక పోతున్నారు. వివిధ ప్రభుత్వపనులకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డును కొలమానంగా పరిగణిస్తుండడంతో కార్డులు లేని కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి.



ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు..

వినోద్ కుమార్, డీఎస్‌వో

కొత్తగా రేషన్‌కార్డుల జారీ, రేషన్‌దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చేపడతాం. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసింది. ప్రభుత్వ నిర్ణయం కోసం చూస్తున్నాం. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇస్తే అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపడతాం. జిల్లాలో చౌకధరల దుకాణాల ద్వారా పకడ్బందీగా సరకులు అందజేస్తున్నాం.

గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు


పరీక్షాకేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూన్ 6: ఈనెల9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షనిర్వాహణకు పూర్తి ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని పీటీజీ బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షకేంద్రం వద్ద ఏర్పాట్లను అదనపుకలెక్టర్ దీపక్ తివారి, ఏఎస్పీ ప్రభాకర్, సీఐ సతీష్, ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీనరసింహ, పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూపు-1 సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేస్తూ జీరాక్స్ సెంటర్లను మూసి ఉంచుతామని తెలపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్‌సరఫరా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు, ప్రథమచికిత్స కిట్లు, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీరు ఇతరాత్ర అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్లు టీజీపీఎస్‌సి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఉదయం 9నుంచి 10 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. 10తరువాత పరీక్షా కేంద్రంలోని అనుమతి ఉండదన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు తమకు కేటాయించిన పరీక్షాకేంద్రాలను ఒక రోజు ముందుగా నిర్ధారించుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు అందించే వ్యక్తిగత ఓఎంఆర్ షీట్లపై సంబంధిత అభ్యర్థుల వివరాలు ముద్రించి వస్తాయని, ఆవివరాలతోపాటు పరీక్షనియమ, నిబంధనలను హాల్‌టికెట్లపై ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలన్నారు. పరీక్షలో విద్యార్థులకు ఇబ్బందులు కలగ కుండా అన్నిఏర్పాట్లుచేశామని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

అమ్మఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వపాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధిపనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బజార్‌వాడ ప్రాంతంలో అమ్మఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధిపనులను అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, ఏపీవో శ్రీనివాస్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మఆదర్శపాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వపాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతు పనులను వేగవంతం చేసి పాఠశాలలు పునఃప్రారంభంలోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యబోధన అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో అభివృద్ధి పనులను చేపట్టిందని తెలిపారు. పాఠశాలల్లో తాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, ఇతర మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం ఏకరూపదుస్తుల కుట్టుకేంద్రంను సందర్శించి పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..

నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంఎస్ రాయల్ అగ్రోస్ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల దుకాణాన్ని అదనపుకలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల గోదాం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. విత్తనాలను, ఎరువులను విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతుల వివరాలు, స్టాక్ నిలువ, ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవ డంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదు లను ఇవ్వాలన్నారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, ఏఓ ఖాదర్‌హుస్సేన్, సీఐ సతీష్ తదితరులు ఉన్నారు.

శనీశ్వరుడికి పూజలు


రెబ్బెనలో తైలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

కాగజ్‌నగర్, జూన్ 6: శని భగవానుడి జయంతి సందర్భంగా కాగజ్‌నగర్‌లో శనిమందిర్‌లో గురువారం పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరన చేశారు.

రెబ్బెన: మండలంలో ఇందిరానగర్ శ్రీకనకదుర్గా ఆలయంలో శనిభగవానుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి అన్నదానం చేశారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

సిర్పూర్(టి), జూన్ 6:ఏడునెలలుగా వేతనాలు రావడంలేదని ఆరోపిస్తూ మండలంలోని డోర్‌పల్లిగ్రామ పారిశుధ్యకార్మికులు విధులకు గైర్హాజరై గ్రామకార్యదర్శి గది ముందు బైఠాయించి నిరసనతెలిపారు. తమకు వేతనాలు ఇచ్చే వరకు విధుల్లో పాల్గొనేది లేదన్నారు. ఈ విషయమై కార్యదర్శి ఫహీమాభానును వివరణ కోరగా పారిశుధ్య కార్మికులకు ఏడునెలలుగా వేతనాలు రావడంలేదని ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేశానని అన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

రెబ్బెన, జూన్ 6: గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఆరునెలల నుంచి వేతనాలు రాక పోవటంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కార్మికుల జీతాల చెల్లించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో గోగర్ల శంకర్, కార్యదర్శి దుర్గం వెంకటేష్, కార్మికులు అన్నాజీ, శంకర్, సంతోష్, రమేష్, వెంకటేష్, కిరణ్ పాల్గొన్నారు.

నీట్‌లో రాణించిన విద్యార్థినికి సన్మానం

కాగజ్‌నగర్, జూన్ 6: ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో మెరిట్ ర్యాంక్ సాధించిన కాగజ్‌నగర్‌కు చెందిన విద్యార్థిని సహస్రను బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనిత ఘనంగా సన్మానించారు. అనం తరం స్టెతస్కోప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నీట్‌లో 560 మార్కులు సాధించటం గొప్పవిషయమన్నారు. కార్యక్ర మంలో సహస్ర తండ్రిదాసరి లక్ష్మయ్య, తల్లి మమత పాల్గొన్నారు.

నీట్‌లో రాణించిన మండల విద్యార్థిని

చింతలమానేపల్లి: మండలంలోని లంబాడీహెట్టి గ్రామానికి చెందిన అజ్మీర భీములు, సావిత్రి దంపతుల కుమార్తె శైలజ ఇటీవల వెలువడిన నీట్ పరీక్షల్లో ప్రతిభకనబర్చింది. మొత్తం 720 మార్కులకు గాను 580 మార్కులు సాధించి ఆలిండియా ఎస్టీ క్యాటగిరిలో 820వర్యాంకు సాధించింది. నీట్‌ఫలితాల్లో మంచిఫలితాన్ని సాధించి వైద్యవిద్యకు ఎంపిక కావడంపై మండలంలో పలువురు శైలజను అభినందించారు.



విధులకు తప్పనిసరిగా హాజరుకావాలి


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, జూన్ 6: గైర్హాజరీ కార్మికులు విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గైర్హాజరీ కార్మికులకు జీఎం కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు 2021నుంచి 2023వరకు ఒక్క మస్టర్ కూడా చేయని వారున్నారని, వారు ఇప్పటినుంచైనా నెలకు 20మస్టర్ల చొప్పున చేయాలన్నారు. లేదంటే ఉద్యోగం కోల్పోయే అవకాశం ఉందని, మళ్లీ ఉద్యోగం లభించడం అసాధ్యమని పేర్కొన్నారు. కార్మికులకు వారి కుటుంబసభ్యులు సైతం సహకారం అందించి విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు, డిప్యూటీ సీఎంవో పి రమేష్‌బాబు, డివైపీఎం రాజేశ్, సీనియర్ పీవోలు గౌస్‌పాషా, పాల్‌సృజన్, సంతన్, కాంతారావు, సేవా కార్యదర్శి కొట్టె జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలి

కాసిపేట, జూన్ 6: సింగరేణి కార్మికులకు ఈయేడాది 35శాతం లాభాలవాటా చెల్లించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం కాసిపేట1గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కంపెనీలో ప్రతియేటా లాభాలవాటాపై యాజ మాన్యం తాత్సర్యం చేస్తోందన్నారు. ఈ యేడాది 35శాతం లాభాలవాటాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచి నెలలు గడుస్తున్నా అధికారిక పత్రం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అనంతరం పలువురు కార్మికులు ఏఐటీయూసీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్రకార్యదర్శి ఎండీ అక్బరలీ, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జీ చిప్ప నర్సయ్య, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి కార్యదర్శి దాగం మల్లేష్, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వాలి: ఏఐటీయూసీ

శ్రీరాంపూర్, జూన్ 6: ఎస్‌ఆర్పీ1,3,3ఎ, ఇందారం 1ఎలో మేషన్, చిప్పింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు ఎస్‌వోటు జీఎం వి పురుషోత్తమరెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు. అనంతరం ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్‌యూనియన్ బెల్లంపల్లిరీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వచ్చే డబ్బులు సైతంసమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మూడునెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వేతనాల గురించి అడిగితే పనిచేస్తే చేయండి, లేకపోతే వెళ్లిపోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. యాజమాన్యం చర్యలు తీసుకొని కార్మికులకు వేతనాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్‌అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, నాయకులు సాయి శ్రీనివాస్, విజయ్, వెంకటేష్, కృష్ణమల్లేష్, రమేష్, తిరుపతి, మనోజ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

వంశీ గెలుపుతో కార్మికుల ఆకాంక్షలు నెరవేరుతాయి

మందమర్రిటౌన్, జూన్ 6: పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ వంశీకృష్ణ కార్మికుల ఆకాంక్షలు నెరవేరేలా పనిచేస్తారని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదునెలల్లో ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్ద పీటేశారని, దీంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు బ్యాంకు పెరిగిందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి వంశీకృష్ణ కృషి చేస్తారని తెలిపారు. కార్మికుల ఇన్‌కంట్యాక్స్ రద్దు గురించి పార్లమెంట్‌లో ఎంపీ ప్రస్తావిస్తారన్నారు. సింగరేణి ప్రగతికి సంబంధించి పార్లమెంట్‌లో చర్చిస్తారని తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

శ్రీరాంపూర్, జూన్ 6: శ్రీరాంపూర్‌లోని ఆర్కే5 గనిపై కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గనిలో పనిచేస్తున్న కాంట్రాక్టు లైన్‌మెన్ సూపర్‌వైజర్ మాచర్ల భీష్మగౌడ్ ఏప్రిల్ 2021న కరోనాతో చనిపోయాడు. ఆ సమయంలో అధికారుల పక్షాన 25వేల రూపాయలు అందించారు. ప్రస్తుతం సింగరేణి పక్షాన 15లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ చెక్కును భీష్మగౌడ్ భార్య మంజుల, ఇతర కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం వి పురుషోత్తమరెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, ఏజెంట్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం ప్రారంభం


ఆసిఫాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్/కెరమెరి/బెజ్జూరు/చింతలమానేపల్లి/పెంచికలపేట/దహెగాం/సిర్పూర్(యు), జూన్ 6: జిల్లాలోని పలు మండలాల్లో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలాల్లోని ఆయాగ్రామపంచాయతీల్లో ఉపాధ్యాయులు, అధికారులు ర్యాలీలు నిర్వహించి బడిబయట విద్యార్థులను గుర్తించారు. ఈ సందర్భంగా బడిబయట విద్యార్థులతల్లిదండ్రులకు అవగాహనకల్పించారు.బడీడు రాగానేబడిలో చేర్పించాలని సూచించారు. చింతలమానేపల్లిలో పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్‌అలీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పెంచికలపేటలో ప్రతిజ్ఞ చేశారు. దహెగాంలో అదనపు సెక్టోరల్ అధికారి మధుకర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత, జయరాజు, రాకేష్, మారుబాయి, పెంచికలపేటలో ఎంపీడీవో ఆల్బర్ట్, ఎంపీవో గంగాసింగ్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డైట్‌సెట్ దరఖాస్తుకు చివరి తేది30

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 6: ఇంటర్మీడియట్ పూర్తిచేసి డైట్‌లో చేరాలనుకునేవారు వచ్చేనెల 10ననిర్వహించే ప్రవేశపరీక్ష దరఖాస్తుకు ఈనెల30 చివరి తేదీ అని డీఈవో అశోక్ ఒకప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.